

శాంతిభద్రతల పరిరక్షణకై పోలీసు శాఖ ఎల్లవేళలా కృషి : రాష్ట్ర డీజీపీ

మహబూబ్ నగర్ : శాంతి భద్రతల పరిరక్షణకై పోలీస్ శాఖ ఎల్లవేళల కృషి చేస్తుందని రాష్ట్ర డీజీపీ అంజన్ కుమార్ అన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాంతిభద్రతల సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్ లోని అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో పని చేయడం వలన నేరాల నిరోధన, నేర పరిశోధన, న్యాయస్థానాలలో శిక్షల ఖరారుతో పాటుగా పోలీస్ కార్యాలయాల ఆధునీకరణను పూర్తి చేసుకోగలిగామన్నారు. నేరాల నిరోధనకు నిరంతర కృషి చేస్తూ, నేరస్థులకు తగు శిక్ష పడేందుకు దర్యాప్తులో ఆధునిక పరిజ్ఞాన వినియోగం. పోలీసు స్టేషన్ల నిర్వహణలో అధికారులు, సిబ్బందికి నిరంతరం శిక్షణా కార్యక్రమాలు.నిషేధిత మత్తు పదార్థాలతో జరిగే అనర్థాలు, రోడ్డు నిబంధనలు పాటించడం వలన కలిగే ప్రయోజనాలు, బాల్య వివాహాలు, సాంఘీక దూరాచారాల నిర్మూలన, చట్టాలపై అవగాహన కల్పించేందుకు పోలీసు కళా బృందంచే గ్రామాలు, కళాశాలలు, పాఠశాలల్లో కార్యక్రమాలు చేయాలన్నారు. జిల్లా నుంచి అదనపు ఎస్పీ ఎ.రాములు, అదనపు ఎస్పీ ఎ ఆర్ సురేష్ కుమార్ డిఎస్పీలు మహేష్, రమణారెడ్డి, మధు, శ్రీనివాసులు, ఎస్ఐ.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్

1 మంగళవారం 25 ఏప్రిల్ 2023

నేడు పెద్దాయపల్లికి ఎమ్మెల్యే రాక



నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పెద్దయి పల్లి చౌరస్తా జాతీయ రహదారి ప్రక్కన బీఆర్ఎస్ జండా జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మంగళవారం ఉదయం ఎనిమిదిన్నర గంటలకు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వెంకట చారి తెలిపారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన అభిమానులు కార్యకర్తలు ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాల్సిందిగా కోరారు. అనంతరం రాజాపూర్ గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కన బస్టాండ్ కూడలి వద్ద బీఆర్ఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమం 9:30 గంటలకు ఆవిష్కరించనున్నట్లు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి తెలిపారు.

జాతీయ అవార్డుకు నోచుకోని

జిల్లా పంచాయతీలు

- పాలన విధానాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు, పాలకులు

నవతెలంగాణ-అచ్చంపేట

ఉమ్మడి జిల్లాలో మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం కొనగట్టుపల్లి గ్రామపంచాయతీ సామాజిక భద్రత అనే విభాగంలో జాతీయస్థాయిలో మొదటి అవార్డు ఎంపికైంది. అదే విధంగా జోగులాంబ గద్వాల జిల్లాలో రాజోలి మండలంలోని మన్ దొడ్డి గ్రామపంచాయతీ పేదరిక నిర్మూలన జీవన పరిణామాలు పెంపు అనే అంశంలో జాతీయ గుర్తింపు లభించింది.కానీ నాగర్ కర్నూల్ జిల్లాలో 461 పంచాయతీలు ఉన్నప్పటికీ ఒక్క గ్రామ పంచాయతీ కూడా జాతీయస్థాయిలో ఎంపిక కాకపోవడం అధికారుల పని విధానం ఏలా ఉందో అర్థం చేసుకోవచ్చు. గ్రామ పంచాయతీల పాలన వ్యవస్థను అధికారులు, పాలకులు నిర్లక్ష్యం చేశారని చెప్పడానికి ఒక గ్రామ పంచాయతీ జాతీయ స్థాయిలో ఎంపిక కాకపోవడం నిదర్శనం. ప్రభుత్వ పాలన విధానాన్ని ప్రజలకు చేయాలని తెలంగాణ ప్రభుత్వం కొత్తగా గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసింది. కానీ అధికారులు ప్రభుత్వం ఆదేశించిన విధంగా పాలన ప్రజలకు చేరువచేయడంలో విఫలమవుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీలను



జాతీయ అవార్డుగా ఎంపిక చేయడం జరుగుతుంది. ప్రధానంగా 8 విభాగాలను ఎంపిక చేసుకొని వాటి ఆధారంగా జాతీయస్థాయిలో గ్రామపంచాయతీలను ఎంపిక చేస్తారు. 1 ఆరోగ్యకర గ్రామపంచాయతీ, 2 స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు, 3 పరిశుభ్రత గ్రామపంచాయతీ, 4 పేదరికం లేని మెరుగైన జీవనోపాధి ఉన్న గ్రామపంచాయతీ, 5 మహిళల స్నేహపూర్వక పంచాయతీ ,6 సామాజిక భద్రత అనే అంశం పైన, 7 నీరు సమృద్ధిగా ఉన్న గ్రామపంచాయతీ ,8 స్వపరిపాలన పంచాయతీ, ఇలా ఎనిమిది విభాగాలను ఎంపిక చేసుకొని ప్రత్యేక అధికారులు పరిశీలించి జాతీయ అవార్డులకు ఎంపిక చేస్తారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో గ్రామ పంచాయతీల పాలన వ్యవస్థను అధికారులు పాలకులు గాలికి వదిలేశారు. జిల్లాస్థాయిలో మాత్రం అధిక గ్రామపంచాయతీలను ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపిక చేసి సర్పంచ్‌లను, కార్యదర్శులను కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. ఘనంగా సన్మానాలు చేశారు. జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయతీల ఎంపికలోని నియమనిబంధనలకు విరుద్ధంగా అధికారులు ఎంపిక చేశారని విమర్శలున్నాయి. జాతీయస్థాయిలో గ్రామపంచాయతీ వార్డు ఎంపికైతే రూ. కోటి ఇస్తారు. నజరానా నిధులతో గ్రామపంచాయతీలోని అన్ని వర్గాల ప్రజలకు మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవచ్చు.కానీ అధికారులు ఈదిశగా ఆలోచన చేయడం లేదు. 461 గ్రామపంచాయతీలను జాతీయస్థాయిలో ఒక గ్రామ పంచాయతీ ఎంపిక కాకపోవడంలో అధికారుల పని తీరుపై అసంతృప్తి విమర్శలు వస్తున్నాయి.

నాగర్ కర్నూల్ జిల్లాలో 461 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కానీ జాతీయస్థాయిలో అవార్డులకు జిల్లా నుంచి ఒక్కగ్రామపంచాయతీ కూడా ఎంపిక కాలేదు. పాలకులు, అధికారులు పంచాయతీరాజ్ శాఖ నిబంధనల ప్రకారం పాలన సాగిస్తలేదని స్పష్టంగా తెలుస్తుంది. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని 2023 సంవత్సరానికి సంబంధించి జాతీయ పంచాయతీ అవార్డులను సోమవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో రాష్ట్రపతి ద్రౌపది అవార్డులను ప్రధానం చేశారు.

వీవోఏలను సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలి

- వీవోఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వసియా బేగం



నవ తెలంగాణ- మిడ్జిల్

వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించి సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలని వీవోఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వసియా బేగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వీవోఏల 8 వ రోజు సమ్మె కు చేరింది. వీవో ఎల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వసియా బేగం మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వీవోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వెంటనే ఐడి కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని ప్రభుత్వము ఇవ్వాలని కోరారు. అంతకు ముందుకు పిఓఏలు ఒంటికాలతో నిసన వ్యక్తం చేశారు. వీవో ఏలు చెవుల పూలతో, ఒంటికాలతో నిరసన తెలుపుతున్న ప్రభుత్వం పట్టించు కోకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివోఏ సంఘం అధ్యక్షురాలు సరిత, సభ్యులు దేవమని, రాణి, గీత వనజ సఫియా అంజమ్మ ,రూప, స్వాతి ,వెంకటయ్య ,చెన్నయ్య పాల్గొన్నారు.

ఈత సరదా విషాదం కాకూడదు. : ఎస్పీ

నవతెలంగాణ- మహబూబ్ నగర్



ఈత సరదా విషాదం కాకూడదని, తల్లిదండ్రులు తమ పిల్లలను జలా శయాల, చెరువులు,కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలి జిల్లా ఎస్పీ కే నరసింహ ఒక ప్రకటనల్లో కోరారు. పోలీసువారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు జలాశయాల వద్ద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందన్నారు.క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతున్నాయన్నారు.దీంతో అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈత సరదా విషాదం కాకూడదు అని జిల్లా ఎస్ పి శ్రీ కె నరసింహ సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల వద్దకు చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధుల జలాశయాల వద్ద హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేసి రానున్న కాలంలో ఎటువంటి ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదం...

- ప్రైవేట్ కళాశాల బస్సు నుండి కొట్టిన లారీ
- ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బస్సు- లారీ కొని ఒకరు మృతి మరొకరి పరిస్థితి విషమం ఘటన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పట్టణంలోని అవంతి హెూటల్ ఎదురుగా సోమవారం ఉదయం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని అవంతి హెూటల్ ఎదురుగా ఓప్రైవేట్ కళాశాల బస్సు మరియు ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న జిల్లా కేంద్రానికి చెందిన సత్యనారాయణ (60) అక్కడికక్కడే మృతి చెందాడు.అంతేకాక ప్రతిభ కళాశాల బస్సు డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. పరిస్థితి విషమంగా ఉంది. బస్సులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలు అయ్యాయని స్థానికులు తెలిపారు.ఈ విషయంపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

క్రమబద్ధీకరించాలని సీఎంకు పోస్ట్ కార్డులు



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమను క్రమబద్ధీకరించాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావుకు పోస్ట్ కార్డులు పంపించారు. సోమవారం నవాబ్‌పేట మండల ఎంపీడీవో కార్యాలయం దగ్గర ముక్కు మూడిగా పంచాయతీ కార్యదర్శులు అందరూ పోస్ట్ కార్డులు పంపించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి నరేందర్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా శిక్షణ పేరుతో మమ్ములను ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేయించుకుంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం నాలుగేళ్ల పూర్తి అయ్యి వారం రోజులు గడిచిపోయిందని తెలిపారు. మంత్రులు ఎమ్మెల్యేలు అయిపోతున్నారు మీరు రెగ్యులర్ అంటూ దాటవేస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే తమను క్రమబద్ధీకరించాలని కోరారు. లేనియెడల ఈనెల 28వ తేదీ నుంచి పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్మదా, కవిత, నర్సింలు, నవీన్,గుర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : వెల్దండ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ ప్రొబేషన్ కాలం ముగిసిన వెంటనే రేగులరైజేషన్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు అన్నారు. ముఖ్యమంత్రి ని కోరుతూ ముఖ్యమంత్రి కార్యాలయం ప్రగతి భవన్ కి పోస్ట్ కార్డు ద్వారా వినతి పత్రాన్ని వెల్దండ మండల కార్యదర్శులుసోమవారం పంపించారు. సిఎం వెంటనే స్పందించి కార్యదర్శులను రెగులర్ చేయలని కొరారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి..

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన షాంపూరి రాములు (38) అనే వ్యక్తి గత నాలుగు రోజు క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే కొట్ర గ్రామ సమీపంలోని బొందిలోని కంచ సమీపంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం నుండి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో గ్రామంలో చికిత్స నిమిత్తం కల్వకుర్తి పట్టణ సమీపంలోని యెన్నం ఆసుపత్రిలో గత నాలుగు రోజుగా చికిత్స పొంది చికిత్స కోసం సోమవారం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నీమ్స్ ఆసుపత్రిలో రాములు మృతి చెందారు.రాములకు భార్య తల్లిదండ్రులు ఉన్నట్లు సమాచారం.

విష్ణువర్ధన్ రావు ను పరామర్శించిన సంజీవ్ యాదవ్..

వెల్దండ :మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు విష్ణువర్ధన్ రావు అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విష్ణువర్ధన్ రావు ను సోమవారం వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు సంజీవ్ యాదవ్ పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం మరోసారి హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందలాని సూచించారు. ఆసుపత్రి చికిత్స కు అవసరమైన వాహనం,ఆసుపత్రి వైద్యులు,మందులకు అయ్యే ఖర్చులకు సమకూ ర్చుతానని హామీ ఇచ్చారు.

ప్రజావాణి ఫిర్యాదులు జాప్యం లేకుండా పరిష్కరించాలి

- తహశీల్దార్లు ధ్రువ పత్రాలు సకాలంలో జారీ చేయాలి
- జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ పిలుపు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రతి సోమవారం ప్రజల వద్ద నుండి స్వీకరిస్తున్న ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికా రులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.తహసీల్దార్లు కులము ,ఆదాయ ధృవపత్రాలతో పాటు ,నివాస ధ్రువపత్రాలు ఇతర ధృవపత్రాలకు వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి జాప్యం లేకుండా జారీ చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ 1 నుండి జూన్ 30 వరకు 3 నెలల పాటు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన,ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకాల అమలు పై బ్యాంకర్లు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాలల్లో క్యాంపులు నిర్వహించినప్పుడు సహకారం అందించాలని ఆయన అన్నారు. ముడా పరిధిలో లేఅవుట్ల విషయమై మొదట గ్రామ పంచాయతీ స్థాయిలో పూర్తి పరిశీలన జరిపిన తర్వాతే పంపించాలని ఆదేశించారు. ఈ నెల 15వ తేదీన హైదరాబాద్లో నిర్వహించిన ఏడవ గార్డెన్



ఫెస్టివల్ లో మహబూబ్ నగర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని గార్డెన్ కు గోల్డెన్ గార్డెన్ అవార్డు రావడం పట్ల ఆయన ఉద్యాన శాఖ డిడి సాయిబాబాను, ఆర్అండ్‌బి ఈఈ స్వామిని అభినందిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐడిఓసి గార్డెన్ నిర్వహణలో ఉద్యోగులు ఎప్పటిలాగే సహకరించాలని కోరారు. సోమవారం నాటి ప్రజా వాణికి ఎప్పటి లాగే భూములు,వ్యక్తిగత సమస్యలు, తదితర సమస్యల పై ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, ఆర్డీవో అనిల్ కుమార్, జిల్లా అధికారులు, ఉన్నారు.

మహబూబ్ నగర్ : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నిర్వహించిన ప్రజావాణి 9 ఫిర్యాదులు అందినట్లు జిల్లా ఎస్పీ కే నరసింహ తెలిపారు. సోమవారం వచ్చిన వివిధ సమస్యల , ఫిర్యాదులను పరిష్కరించేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేయాలన్నారు. ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసు కోవాలనిపోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి: సీఐటీయూ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో పలు పరిశ్రమలు వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు హాస్పిటల్స్ మాల్స్, ఫైనాన్స్ ,పెద్ద పెద్ద బట్టల షాపులు ,కిరాణా మాల్స్, భారీ మధ్యతరహా, చిన్న పరిశ్రమల్లోనూ రైస్ మిల్లులు, ప్రధానంగా పోలేపల్లి సెజ్ , పారిశ్రామిక ప్రాంతాల్లోనూ పిఎఫ్ ,ఈఎస్ఐ అమలు కావడం కలెక్టర్ దృష్టికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెచ్చారు. ,కార్మికుల వాటాను కట్ చేసుకుని, యజమానుల వాటా చెల్లించకుండా కార్మికులను దోచుకుంటున్న పలు పరిశ్రమలపై చర్యలు తీసుకొని, కార్మికులకు రావాల్సిన పిఎఫ్ డబ్బులు ఇప్పించాలని సోమవారం రోజు జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ లేబర్ శాఖ వారిని ప్రావిడెంట్ కమిషనర్‌కు లేఖ రాయమని ఆదేశించారు. ఇందులో సీఐటీయూ నాయకులు వెంకటేష్ గౌడ్, దేవుడు నాయక్ ,సేవియా నాయక్ ,గోపాలస్వామి తదితరులు ఉన్నారు.

పూలే అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి

నవ తెలంగాణ- అలంపూర్

పూలే అంబేద్కర్ ఆశయాలను నేటి యువత కొనసాగించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బుర్రి ప్రసాద్ అన్నారు. సోమవారం అలంపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు సామాజిక, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జన జాతర సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూలే అంబేద్కర్ విగ్రహాలకు మున్సిపల్ చైర్మన్ మనోరమ, బుర్రిప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభ డి. రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రిప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరాని కులాల ప్రజల కోసం తమ జీవితాలను అంకితం చేశారన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న పాలకులు, భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగఫలాలను అందిపుచ్చుకోవడం కోసం ప్రతి ఒక్కరూ



పోరాడాలని అన్నారు, దేశంలో బీసీ జనాభా కులగణన చేయకుండా బీసీలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించకుండా అన్యాయం చేస్తున్నారని అన్నారు. సభ ప్రారంభానికి ముందు ప్రజానాట్యమండలి కళాకారుల పాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ మున్సిపల్ చైర్మన్ మనోరమ, వివిధ సంఘాల నాయకులు రమేష్, రాజు, ఈదన్న, నరసింహ, ఆలీ అక్బర్, సి రాముడు, నాగరాజు, ఆశన్న, వెంకటస్వామి, దేవదాసు, ఏమేలమ్మ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎంపీపీ



నవతెలంగాణ-మిడ్జిల్

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని గతంలో ఉన్న పాలకులు రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడినంక కేసీఆర్ రైతుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని ఎంపీపీ సుదర్శన్, జెడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు బోయినపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధ్యానం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి వైస్ చైర్మన్ అల్వాల్ రెడ్డితో కలిసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు దూర ప్రాంతాలకు తీసుకెళ్లాలంటే రైతులకు ఖర్చులు భారం కావడంతో ప్రతి గ్రామంలోని ముఖ్యమంత్రి కేసీఆర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఓరి మొదటి గ్రేడు 2060 రూపాయలు రెండో గ్రేడు 2040 ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఎవరు కూడా దళారులను ఆశ్రయించవద్దని రైతు పండించిన ప్రతిపంట ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ మహ్మద్ గౌస్ సర్పంచులు రాధిక వెంకట్ రెడ్డి, నారాయణరెడ్డి,. బాధపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి. పిఏసిఎస్ సీఈవో బాల్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ, టిఆర్ఎస్ నాయకులు జగన్ గౌడ్ కరుణాకర్ రెడ్డి తిరుపతి నాయక్, సురేష్ మల్లయ్య, పిఏసిఎస్ డైరెక్టర్లు వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

బోర్డుపైన అన్నీ వస్తువులున్నా.. ఇచ్చేదొక్కటే

- ఇది చౌక ధర దుకాణాల బేరాలు సారాలు.
- గతంలో అన్ని ఇచ్చేది
- నేడు ఉచితంగా బియ్యం ఒకటే

నవతెలంగాణ -బాలానగర్

ప్రభుత్వం పేద ప్రజల కోసం గతంలో చౌక ధర దుకాణాల ద్వారా ఉప్పు,పప్పు,వంట నూనె , గోధుమలు, చింతపండు, సబ్బులు, కిరోసిన్, మిర్చి పౌడర్లు, రకాల వస్తువులను చౌక ధర దుకాణాల ద్వారా సబ్సిడీని అందించేవారు. నేడు కేవలం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా బియ్యం మాత్రమే పంపిణీ చేస్తుంది.నేడు పల్లెల్లో పట్టణాలలో పల్లెల్లో ఉన్న పేద ప్రజలకు కేవలం ఉచితంగా ఐదు కిలోల బియ్యాన్ని మాత్రమే సర్పరా చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హ్యంలో రేషన్ షాప్ ద్వారా వినియోగదారులకు 10 రకాల వస్తువులను సబ్సిడీ ద్వారా అందించేవారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వంటగ్యాసుకు నిత్యావసర వస్తువుల ధరలను భారీగా పెంచేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మొక్కుబడిగా రేషన్ షాప్ ద్వారా దొడ్డు బియ్యం సన్న బియ్యం ఇస్తున్నారు.

బాలానగర్ మండలంలో 37 రేషన్ షాపులు ఉన్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 10 రకాల వస్తువులను రేషన్ షాప్ ద్వారా పంపిణీ చేసేవారని తెలంగాణ ఏర్పడిన తర్వాత అవన్నీ రద్దుచేసి కేవలం దొడ్డు బియ్యం సరఫరా చేస్తున్నారని కొన్ని రోజుల కిందట సన్న బియ్యం కూడా వచ్చాయని డీలర్ల సంఘం అధ్యక్షుడు చెన్నారెడ్డి అన్నారు. గతంలో ప్రైవేట్ షాపు వారు రేషన్ షాప్ ద్వారా తమ వస్తువులను ప్రజలకు చేరవేయాలని తక్కువ ధరకు డీలర్లకు ఆయన అన్నారు ప్రస్తుతం అలాంటివి ఏమీ లేవని కేవలం బియ్యం ఒకటే సరాఫర చేస్తున్నారని ఆయన అన్నారు. బోర్డుపైన అన్ని వస్తువులు రాసే ఉన్నాయి కానీ ఇచ్చేది మాత్రం బియ్యం మాత్రమే ఒక్కటే వినియోగదారులు వాపోయారు. గతంలో మాది రేషన్ షాప్ లతో పది రకాల వస్తువులను అందించాలని వినియోగదారులు కోరుతున్నారు. గతంలో మాదిరిగానే నేడు జాతీయ పంపిణీ వ్యవస్థ ద్వారా వినియోగదారులకు సబ్సిడీ పైన పది రకాల వస్తువులను సరఫరా చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.



గుండెదు చౌకధర దుకాణం

ప్రభుత్వం ద్వారా వస్తున్న కేవలం ఒకటే బియ్యమే

ప్రభుత్వం ద్వారా వస్తున్న కేవలం ఒకటే బియ్యమే. గతంలో డీలరు ప్రైవేట్ కంపెనీల వద్ద పది రకాల వస్తువులను తెచ్చి రేషన్ షాప్ ద్వారా వినియోగదారులకు సరఫరా చేసేవారు. నేడు డీలర్ అలాంటివి తెచ్చి ఇవ్వటం లేదని మాకు ఎలాంటి సంబంధం లేదు.

శ్రీనివాసరావు తహసీల్దార్



వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

కొత్తకోట : వీవోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి , ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. సోమవారం కొత్తకోట మండల కేంద్రంలో వీవోఏల సమ్మెలో భాగంగా చౌరస్తాలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెర్ప్ నుంచి వీఓఏలకు ఐడీ కార్డులు ఇవ్వాలని, అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలని కోరారు. గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతి నెల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రూ.10 లక్షలు సాధారణ భీమా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏ ల సంఘం అధ్యక్షుడు నర్సింహ, శ్రీలత, అరుణ, సువర్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామాల్లో జెండా ఎగురవేయాలి

ఆత్మకూరు : భారత రాష్ట్ర సమితి ఆవిర్భావం సందర్భంగా ఆత్మకూరు, అమరచింత మండలాలలోని వివిధ గ్రామాలలో ఆయా గ్రామ అధ్యక్షులు ఉదయం 8.00 బీఆర్ఎస్ జండా ఎగరవేయాలని మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, రమేష్ ముదిరాజ్‌లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గం కేంద్రం మక్తల్ పట్టణంలోని సంగం బండ రోడ్డు నందు ద్వారకా ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గస్థాయి సమావేశం ఉదయం 10.00 ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి వివిధ మండ‌లాల సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు ,అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అప్పరాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి
- ఊక చెట్టివాగుపై బ్రిడ్జ్ నిర్మాణ పనుల పరిశీలన

కొత్తకోట : మండలంలోని అప్పరాల గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ముందుగా అప్పరాల గ్రామంలో సింగిల్ విండో, ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అప్పరాలలో శిథిలావస్థకు చేరిన గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కృషితో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.20లక్షల నిధులు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే ఆల కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. మేజర్ గ్రామ పంచా యతీ అప్పరాలలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిం చేందుకు ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ఆల భూమి పూజ చేశారు. వాల్మీకులు నూతనంగా నిర్మించు కున్న వాల్మీకి భవనం చుట్టూ రూ.2లక్షలతో నిర్మించిన ప్రహరీని ప్రారంభించారు. ఇది వరకు ఎమ్మె ల్యే నిధుల ద్వారా వాల్మీకి కమ్యూనిటీ హాల్ నిర్మించారు. మళ్లీ ఎమ్మెల్యే నిధుల నుంచి ప్రహరీ నిర్మించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలలో ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి రెగ్యులరైజ్ చేసుకోవడానికి మరో అవకాశం కల్పించింది. ఇదే గ్రామానికి చెందిన గోవింద రెడ్డి 334 గజల్లో నిర్మించుకున్న ఇంటికి 58, 59 జీవో ప్రకారం కలెక్టర్ ద్వారా రెగ్యులరైజ్ అయిన ధ్రువపత్రాలు ఎమ్మెల్యే ఆల చేతుల మీదుగా లబ్దిదారునికి అందజేశారు. కొత్తకోట మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 12 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అందజేశారు.

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

కొత్తకోట మండలం అప్పరాల గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 100 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో గ్రామ పంచాయితీ వార్డు మెంబర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన గోవిందు, శ్రీను, శంకర్, శాంతన్న, పెద్దబిసన్న, పరమేశ్వర్ తో పాటు 100 మంది కాంగ్రెస్, బీజేపీలకు చెందిన కార్యకర్తలు చేరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు.

బ్రిడ్జ్ నిర్మాణ పనుల పరిశీలన

కొత్తకోట మండలంలోని అప్పరాల ఉకచెట్టి వాగుపై అప్పరాల తిప్పుడంపల్లి గ్రామాల మధ్య రూ.5కోట్ల10 లక్షలతో నిర్మిస్తున్న బ్రిడ్జ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉకచెట్టి వాగుపై బ్రిడ్జ్ నిర్మాణంతో కొత్తకోట, ఆత్మకూరు మండలాలకు రాకపో కలకు సులువుగా ఉంటుందని అన్నారు. పామపురం, వీరరా ఘవపురం మధ్యలో బ్రిడ్జ్ నిర్మాణం చేసుకొని ప్రయాణం కొనసాగిస్తున్నామని తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యవ ంతంగా చేపట్టాలని కాంట్రాక్టర్లను ఆదేశిం చారు. పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్ గౌడ్, తాహ సీల్దార్ బాల్ రెడ్డి, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, సింగిల్ విండో అధ్యక్షుడు వంశిధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అల్లబాష, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ, అప్పరాల సర్పంచ్ హిమ బిందు శంకర్, నాయకులు భీమ్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, అయ్యన్న, సుభాష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

- తూనికల కొలతల శాఖ జిల్లా అధికారి సత్యనారాయణ

వనపర్తి : అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తూనికల కొలతలు శాఖ జిల్లా అధికారి సత్యనారాయణ హెచ్చరించారు. సోమవారం పలు ఫిర్యాదులపై వనపర్తి జిల్లా వ్యాప్తంగా దాడులు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని యూకో బ్యాంక్ నందు వేయింగ్ మిషన్ గడువు తీరిన కూడా రెన్యువల్ చేసుకోకుండా అలాగే వినియోగిస్తున్నందువలన ఆకస్మిక తనిఖీ నిర్వహించి ఆ బ్యాంకు కు పదివేల రూపాయల పెనాల్టీ విధించామని ఆయన అన్నారు . మరికుంటలోని ఓ హోటల్లో అధిక ధరకు వాటర్ బాటిల్ విక్రయిస్తున్నారని తెలిసి ఆకస్మికంగా తనిఖీ చేయగా అధిక ధరలకు విక్రయిస్తున్నారని మా దృష్టికి వచ్చి రూ.5000లు పెనాల్టీ విధించమని అన్నారు. కొత్తకోట మండలంలోని అమడబాకుల గ్రామంలో చేపలు విక్రయిస్తున్న వారి దగ్గర ముద్రలు లేని బాట్లతో చేపల విక్రయిస్తున్నందువలన దాడులు నిర్వహించి రూ.4000లు అపరాధ రుసుం విధించమని అన్నారు ఈ సందర్భంగా జిల్లా తూనికల కొలతల అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ వ్యాపారస్తులు ఎవరైనా ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరలకు వస్తువులు విక్రయించినట్లయితే తమకు తెలుపాలనికోరారు. వినియోగదారులు ఎలక్ట్రిక్ కాంటాలను, బాట్లను తప్పని సరిగా సరిచూసుకొని వస్తువులను కొనుక్కోవాలని అన్నారు. వ్యాపారస్తులు కచ్చితంగా ముద్రలు వేసిన ఎలక్ట్రానిక్ కాంటాలు, బాట్లను మాత్రమే వాడాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారితో పాటు శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

విద్యార్థులు చదివితేనే ఉజ్వల భవిష్యత్

వీపనగండ్ల : విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని రైతు బంధు మండల అధ్యక్షులు ఎత్తం కృష్ణ యాదవ్, ఎంపీపీ కమలేశ్వరావు అన్నారు. మండలంలోని బొల్లారం గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు కష్టపడి చదివి మంచి ఉన్నత స్థాయికి చేరు కో వాలని సూచించారు. గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మ , ఎంపీటీసీ కవిత, ఎస్ఎంసీ చైర్మన్ రాముడు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గోపాల్‌నాయక్, కృష్ణయ్య,మల్లయ్య,సత్యమ్మ ,ప్రీతి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి రూరల్ : హైదరాబాద్ హనుమకొండ నిజామాబాద్ నల్గొండ కరీంనగర్ జిల్లాలలో టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ సమ్మర్ ట్రైనింగ్ కోర్సు 42 రోజుల పాటు ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ తెలిపారు. ఈ శిక్షణ తరగతులు మే ఒకటి నుంచి జూన్ 11 వరకు నిర్వహించ నున్నట్లు తెలిపారు. టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ శిక్షణకు దరఖాస్తులు ఈ నెల 30వ తేదీ వరకు గడువు విధించినట్లు తెలిపారు. అర్హత కలిగిన 18 నుంచి 45 సంవత్సరాల్లోపు వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మిగతా వివరాల కోసం..www.bsetelangana.gov.i ను సంద ర్శించాలని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరిక



వనపర్తి రూరల్ : గోపాల్పేట మండలం పలికేపాడు గ్రామానికి చెందిన 25 మంది ఆటో యూనియన్ నాయకులు మంద కోటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మంద భార్గవి కోటేశ్వర్ రెడ్డి , మండల అధ్యక్షులు గాజుల కోదం డన్, కోఆప్షన్‌మెంబర్ మతిన్, శ్రీనివాసరావు ,ఎస్. శ్రావన్ కుమార్ , కొడగంటి మహేష్ , బంగారి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఓపెన్ టెన్త్ ,ఇంటర్ పరీక్షలు

వనపర్తి రూరల్ : ఏప్రిల్ 25 మంగళవారం నుంచి ఓపెన్ టెన్త్ , ఇంటర్ వార్షిక పరీక్షలు మే 4వ తేదీ వరకు మూడు పరీక్ష కేంద్రాలు జరుగుతాయని వనపర్తి సహాయ సంచాలకులు జీఎంఎం మధుకర్ తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు రెండు పరీక్ష కేంద్రాలు 10వ తరగతికి ఒక పరీక్షా కేంద్రంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల , జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహించబడతాయని, పదో తరగతి 282 మంది పరీక్షలకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ 429 విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని ఈ పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ అధికారి ముగ్గురు ముఖ్య పరీక్ష నిర్వాహకులు ముగ్గురు డిపార్ట్మెంటల్ అధికారులు 60 మంది ఇన్విజిలేటర్లు నియమించినట్లు వివరించారు. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉంటుందని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించుటకు అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

పోలీస్ ప్రజావాణికి ఎనిమిది ఫిర్యాదులు



వనపర్తి రూరల్ : సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 8 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రక్షితకే మూర్తి తెలిపారు. ఫిర్యాదు ధరలతో ఆమె స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఫిర్యాదు దారుల సమ స్యలను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంగమయ్య పల్లికి చెందిన గౌనికాడి రామకృష్ణ అతని యొక్క ట్రాక్టర్ కు సంబంధించిన సామాన్లు కేజీ వీల్స్ నాగళ్ళు గొర్రు రూటరు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తొంగిలించారని, వనపర్తి పట్టణానికి చెందిన సింధు తన భర్త వేరే ఆమెతో అక్రమ సంబంధం పెట్టుకుని అదరపు కట్నం కోసం వేధిస్తున్నారని, నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం తీగలపల్లి గ్రామానికి చెందిన జనమోని బాలరాజు మీరు పిల్లలను స్కూల్ నుండి కిడ్నాప్ చేశారని ఫిర్యాదులు అందాయని తెలిపారు.

నేరాల అదుపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

వనపర్తి రూరల్ : వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని , వాటిని అదుపు చేయడానికి మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణడీజీపీ అంజనీ కుమార్ సోమవారం డీజీపీ కార్యాలయం నుంచి పోలీసు ఉన్నతాధికారుల జిల్లా ఎస్పీలతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను ఎస్పీ రక్షిత కే మూర్తిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను ఎస్పీ తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసులను తగ్గించడం కోసం తీసుకుంటున్న చర్యలను డీజీపీ అభినందించారు. తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫంక్షన్ హాల్ వర్టికల్ అమలు పై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్ , వనపర్తి డీఎస్పీ ఆనందారెడ్డి, ఎస్సై జయన్న , వెంకటేశ్వర్లుగౌడ్, కానిస్టేబుల్ ఈశ్వర్ పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం : ఎమ్మెల్యే ఆల



కొత్తకోట : క్రీడలతోనే మానసికోల్లాసం అని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొత్తకోట మున్సిపాలిటీ పట్టణంలో ఆరోగ్య క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ముందుగా క్రికెట్ పోటీలను టాస్ వేసి ఆరంభించారు. అనంతరం జట్టుతో కలిసి ఎమ్మెల్యే క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి క్రీడలు నిర్వహించడం పట్ల యువకుల్లో దాగివున్న టాలెంట్ బయటపడుతుందని అన్నారు. క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో గెలుపొందిన మొదటి విజేతలకు ఎమ్మెల్యే లక్ష రూపాయలు, రెండో విజేతలకు రూ.50వేలు సింగిల్ విండో అధ్యక్షుడు కొట్టం వంశిధర్ రెడ్డిలు స్పాన్సర్స్ చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, పామపురం సింగిల్ విండో అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిఅమ్మపల్లి బాలకృష్ణ, ఆరోగ్య క్లబ్ వ్యవస్థాపకులు శేఖర్ గౌడ్, సభ్యులు బాలకృష్ణ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, గుంత శివ, రామకృష్ణ, నాయకులు కార్యక‌ర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ కార్డు ఉద్యమం



వీపనగండ్ల : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు సీఎం కేసీఆర్‌కు పోస్ట్ కార్డు ద్వారా లెటర్ రాసి వీపనగండ్ల పోస్ట్ ఆఫీస్ బాక్సులో లెటర్లు పంపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బాల శేషు, విక్రం, జ్యోతి రామకృష్ణ ,కురుమయ్య, రాంబాబు, వహీద్ , నరేష్ గౌడ్, రాజశేఖర్, శ్రీకా ంత్, రాముడు ,క్రాంతి, రాజు నాయక్ , రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

వీపనగండ్ల : మండల వైద్యశాఖ ఆధ్వర్యంలో మండలంలోని కొర్లకుంట గ్రామంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ కమలేశ్వరరావు మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ , ఎంపీడీవో కథలప్ప మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ18 సంవత్సరాలు పైబడిన వారందరూ కంటిపరీక్షలు చేయించుకోవాలని అన్నారు. అవసరమైన వారికి అద్దాలతో పాటు కంటి ఆపరేషన్ చేయించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నారా యణ,ఎంపీటీసీ కవిత,డాక్టర్ వెన్నెల, ఆర్థోపెటిక్ డాక్టర్ కృష్ణయ్య ,సూ పర్వైజర్లు శ్రీను , గీత, విజయ్ , కుమారి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే వరి విక్రయించాలి

వీపనగండ్ల : దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని ఎంపీపీ కమలేశ్వరావు , రైతు బంధు మండల అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ రైతులకు సూచించారు.సోమవారం మండలంలోని గోవర్ధనగిరి, బొల్లారం కొర్లకుంట గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం కోసం ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కొప్పునూరు సింగిల్ విండో చైర్మన్ నరసింహారెడ్డి తూంకుంట సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో కథలప్ప గ్రామాల సర్పంచులు చంద్రకళ పద్మ , నారాయణ, ఎంపీటీసీలు ఈశ్వరమ్మ , కవిత , బీ ఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కొత్తకోట : మండలంలోని కనిమెట్ట గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మంద రాజు ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా బాధిత కుటుంబానికి ఆసరాగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, కౌన్సిలర్ పద్మ అయ్యన్న, గాదం పరమేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి, మంద బాబు , దూత మన్నెంకొండ , నరుకుల బాలన్న, మంద కృష్ణ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మంద బాలస్వామి, డోలు కురవన్న, గడుగుల బాల రాజు, కురుమూర్తి మేస్త్రి , చింటూ, సుక్క బాలరాజు, సీఎం మన్నెంకొండ, నాగిరెడ్డి, మంద బాలస్వామి, ఫో టో స్టూడి యో రవి, పెద్దమాసులు, మంద బాలయ్య ,దూత నాగరాజు, మంద చంద్రన్న, మంద జాంగిర్, డైమండ్ వెంకటేష్, బాయికాడ రమేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి : కలెక్టర్



వనపర్తి : ప్రజావాణి కార్యక్రమం ద్వారా దరఖాస్తుదారుల నుంచి అందిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ. ప్రజావాణి సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తుదారుల ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు మొత్తం (96)దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల నుంచి అందిన దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు ఎట్టి పరిస్థితుల్లో తాగు నీటి ఇబ్బంది లేకుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి వరి ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు ఏర్పాటు చేసి రైతులకు సహకరించాలన్నారు. కంటి వెలుగు క్యాంపులను తాహసీల్దార్లు, ఎంపీడీఓ లు తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం వనపర్తి మున్సిపాలిటీలోని కందకం దగ్గర ఏర్పాటు చేస్తున్న కూరగాయల మార్కెట్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలోడాక్టర్లు,కమిషనర్ విక్రమ్ సింహరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

కూలీలకు సమస్యలను పెంచుతున్న కేంద్ర ప్రభుత్వం

- జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు

నవతెలంగాణ - వనపర్తి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న వ్యవసాయ కూలీలకు కనీస సౌకర్యాన్ని కూడ బిజెపి కేంద్ర ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా తొలగించడం జరిగిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. గోపాల్ పేట మండల గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, యువజన సంఘం జిల్లా నాయకులు మహేష్ సందర్శించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బిచ్చన్న, నాగన్న, నాగేషు, రమేష్ ,రామకృష్ణమ్మ, బుచ్చమ్మ చెన్నమ్మ, భాగ్యమ్మ వనజ, మన్నెమ్మ, రంగమ్మ నీరజ, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

పెబ్బేరు : పెబ్బేరు మండలంలో కొత్త సూగూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ ప్రజలకు పంచాయతీ రాజ్ విధి విధానాలపై సర్పంచ్ జూదం వెంకటేష్ ప్రజ లకు వివరించారు. కార్యక్ర‌మంలో గ్రామ కార్యదర్శి యాదగిరి ఉపసర్పంచ్ పల్లవి నాగేష్, వార్డ్ సభ్యులు నిర్మలమ్మ, ఫక్ళృద్దీన్, గంగమ్మ సుజాత, శాంతన్న, సామెలు, బాలస్వామి, రాజు, కాషన్న, భిచన్న లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు

వనపర్తి : ఐకేపీ వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఐకేపీ వీవో ఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం ఖిల్లా ఘనపురం లో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి 8వ రోజుకు చేరింది. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఐకేపీ వీవో ఏల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ఈ సమ్మె శిబిరానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వీవోలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని ,గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు వివోఏలకు వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. జాబ్ చార్టులతో సంబంధం లేని ఆన్లైన్లో పనులతో సహా ఇతర పనులు చేయించరాదన్నారు. వివో ఎ లు పైన మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్.హెచ్. జీలకు విఎల్ఆర్ అభయాస్తం డబ్బులు చెల్లించాలి. ఎస్ హెచ్ జి, లైవ్ మీటింగ్ రద్దు చేయాలి. సీసీలు గా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధన కోసం నిరవదిక సమ్మె కొన సాగుతున్నది. కాబట్టి సమ్మె విజయంతానికి వివోఏ లందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో వీ.ఓ.ఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ అనుబంధం) మండల కమిటీ అధ్యక్షులు జీ.ఖాదరయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి జి.ఈశ్వరమ్మ, మండలం కోశాధికారి లక్ష్మీ, నాయకులు ఎస్.కృష్ణయ్య, శ్రీశైలం,జ్యోతి, రేణుక,లత,గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- తెలకపల్లి

ప్రపంచ కార్మికుల దినోత్సవం మే 1నుండి 7వ తేదీ వరకు గ్రామ గ్రామాన మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని చైతన్యభారతి పాఠశాలలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ చికాగో నగరంలో పని గంటలు తగ్గించాలని జరిగిన పోరాటంలో కార్మిక హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు. కానీ నేటి పాలకులు కార్మిక హక్కులు లేకుండా కుట్రలు చేస్తున్నారని తెలిపారు.ఆ కుట్రలను కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘంటిచేలా మేడే ఉత్సవాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్, నందిపేట భాస్కర్, విజయ గౌడు, జగదీష్, ఉస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



నేటినుంచి 'ఓపెన్' పరీక్షలు

కందనూలు : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 2022-23 విద్యా సంవత్సరం టెన్త్, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాట్లు చేశారు. మంగళవారం నుంచి మే 4వరకు నిర్వహించే ఈ పరీక్షలకు జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట్, కల్వకుర్తి లో కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 9:00 నుంచి 12:00 గంటల వరకు జరుగనున్న ఈ పరీక్షలకు 1,658 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టు మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లతోపాటు ఫ్లయింగ్ స్కాడ్‌ను నియమించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్ ఫోన్లకు అను మతి లేదని డిఈవో గోవిందరాజులు తెలిపారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు.

అంబలి కేంద్రానికి విరాళం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



అచ్చంపేట పట్టణంలో రక్షిత మహిళ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబలి కేంద్రానికి దాతలు విరాళాలు అందజేశారు.పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ ప్రశాంతి తమ 15 వ పెళ్లిరోజు సంద ర్భంగా అంబలి కేంద్రానికి ఒక్కరోజు అయ్యే ఖర్చు 2000 రూపాయలు అంద జేసి తమ కుటుంబ సభ్యులతో కలిసి బాటసారులకు అంబలి పోశారు. గత 9 సంవత్సరాలుగా వేసవి కాలంలో బాటసారులకు అంబలి అందించే గొప్ప కార్యక్రమాన్ని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజనసంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్, ప్రశాంతి, కోకల సంతోష్, రమేష్, సొసైటీ అధ్యక్షురాలు జయమ్మ, సభ్యురాలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డు అందజేత

పెంట్ల వెళ్లి : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ఆరో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులకు వారి ప్రోగ్రెస్ కార్డులను తరగతి ఉపాధ్యాయులు, పధానోపాధ్యాయులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బలరామకృష్ణారావు మాట్లాడుతూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, విద్యార్థులకు ఇచ్చినటువంటి ఆంగ్ల నిఘంటువు పుస్తకాలను మరియు గణితము సామాన్య శాస్త్ర పుస్తకాలను ఈ సెలవులలో చదివి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున విద్యార్థులు ఎండలో తిరగకుండా విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తరగతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెంట్ల వెళ్లి : మండల పరిధిలోని మల్లేశ్వరం , వేంకల్ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫైనల్ ఎగ్జామ్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యజమాన్యం సన్మానించారు. విద్యార్థుల ప్రగతి నమోదు (ప్రోగ్రెస్ కార్డులు)ఇచ్చామని సర్పంచ్ నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లేశ్వరం గ్రామ సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు ఈశ్వరి కుమారి,విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి విజేందర్ సింగ్ , రాజన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలో గల శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో సోమవారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేసి విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. జరిగిందని పాఠశాల ఉపాధ్యాయుడు మంతటి క్రాంతి కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- తాడూరు

బహుజన నాయకుడు గడ్డం విజయ్ గారి తండ్రి నిరంజన్ సోమవారం మృతి చెందారు. వార్త తెలుసుకున్న తాడూరు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యారా రమేష్ ఆ కుటుంబానికి ఆసరాగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వస్పుర్ శేఖర్, గడ్డం మశన్న ,మహేష్, బంగారయ్య చింతసత్తి రాజు ,చింత కురుమూర్తి, వార్డు మెంబర్ చేనమోని శంకర్ ,బాలస్వామి ఉన్నారు.

మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలందజేత

నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా మండల పరిధిలోని ఉయ్యాలవాడ ఎండబెట్ల మంతటి శ్రీపురం, నాగర్ కర్నూల్ లో గల గవర్నమెంట్ స్కూల్స్ నందు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ హకీం రాజేష్‌వాసవి క్లబ్ జిల్లా ఇన్చార్జ్ వాస రాఘవేందర్ వాసవి క్లబ్ జాయింట్ సెక్రెటరీ కూన చందు వాసవి క్లబ్ జిల్లా జాయింట్ ట్రెజరర్ గంధం ప్రసాద్ జోన్ చైర్మన్ బాదం పూర్ణిమ శివకుమార్ జన్మదిన సందర్భంగాశిరీష సురేష్ సహకారంతో పంపిణీ చేశారు.వాసవి క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారి చిగుళ్లపల్లి జ్యోతి రమణకుమార్‌కంచర్ల సంపూర్ణ శ్యాంసుందర్, పోలా అర్చన, రవికుమార్ వాసవి క్లబ్ సభ్యులు గుమ్మడివల్లి శ్రీకాంత్ బిలకంటి రవికుమార్ ,కందూర్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

నవతెలంగాణ- కోడేరు

క్రై శ్రామిక వికాస కేంద్రం సంస్థల ఆధ్వర్యంలో మండలంలోని మైలారం ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఎస్ వి కే డైరెక్టర్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాబోయే కాలాన్ని దృష్టిలో పెట్టుకొని దూర దృష్టితో విద్యార్థులకు కంప్యూటర్ లో శిక్షణ ఇప్పించారు.దీని ద్వారా విద్యార్థులు బాగా చదువుకొని శాస్త్ర సాంకేతిక రంగాలలో దూసుకెళ్లాలని ఈ సందర్భంగా విద్యార్థులను కొనియాడారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రై సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మశన్న, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, కురుమయ్య, ఉపాధ్యాయులు , ఎస్ఎంసి చేర్మెన్స్ రామకృష్ణ, సురేష్ స్టెమ్ టీచర్స్ ప్రవీణ్ గౌడ్, పురుషోత్తం ఎస్ వి కే సిబ్బంది విజయ, చంద్రయ్య పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తీర్చాలి : సీపీఐ(ఎం)

కోడేరు : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో మూడు రోజులుగా త్రాగునీరు సరఫరా కావడం లేదంటూ సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పి రవి విలేకరుల సమావేశంలో తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం మిషన్ భగీరథ పైపులైన్లు పగిలిపోవడంతో తాగునీరు సరఫరా కానందువల్ల మిషన్ భగీరథ అధికారులకు తెలిపినప్పటికీ నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని ఆయన ఆరోపించారు. త్రాగునీరు సరఫరా కాకపోవడంతో ఊరు బయట ఉన్న పెట్రోల్ బంక్ నుంచి బీసీ కాలనీవాసులు త్రాగునీరు తెచ్చుకుంటున్నారని, తక్షణమే తాగునీటి ఎద్దడి తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ కాలనీలో ఉన్న బోర్లను చేయమని గ్రామ పంచాయతీకి ఎన్నిసార్లు తెలిపిన పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు.ఇప్పటికైనా చెడిపోయిన బోర్లను మరమ్మతు చేసి తాగునీరు సరఫరా చేయాలని కోరారు.

ప్రత్యేక శ్రద్ధతోనే నైపుణ్య విద్య సాధ్యం

తెలకపల్లి : విద్యార్థుల ప్రత్యేక శ్రద్ధతో నైపుణ్య విద్య సాధ్యమని మండల విద్యాధికారి ఎస్ చంద్రుడు నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి చదివి ఉత్తీర్ణులైన విద్యార్థులకు పరీక్షల్లో సాధించిన మార్కుల ప్రగతి పత్రాలను మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులదరూ భవిష్యత్తులో ఇంకా చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు విద్యార్థులు చదువుకోవడానికి ప్రత్యేక చొరవ తీసుకొని తగిన తోడ్పాటు నందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ , పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 19 ఫిర్యాదులు

నవతెలంగాణ- కందనూలు

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 19 దరఖాస్తులు వచ్చాయని ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి స్వీకరించారు. ఫిర్యాదులను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 13 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ కె మనోహర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.



హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ- కందనూలు

అన్ని రకాల హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బజార్ హమాలీల కార్యాలయంలో ఈనెల 29న నిర్వహించే లేబర్ కార్యాలయం ముట్టడి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలు వయసు పైబడిన హమాలీలందరికీ నెల 6000 పెన్షన్ ఇవ్వాలని హమాలిలకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని గుర్తింపు కార్డులు కనీస వేతనం రెండు జతల యూనిఫాం ఇవ్వాలని ప్రభుత్వంతో సంబంధం ఉన్న మార్కెట్ యార్డ్ సివిల్ సప్లై బేవరేజ్ ఎఫ్సిఐ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. 50 కేజీలకు మించిన బరువులను నిషేధించాలన్నారు. సివిల్ సప్లై జిసిసి హమాలీలకు బోనస్ స్వీట్ బాక్స్ బట్టలు కుట్టుకూలీ స్వీపర్ల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వెంకటస్వామి, మోహన్, నరేష్, ధర్మ ,తిరుపతి, మల్లేష్, రాధాకృష్ణ ,వెంకటస్వామి, రామస్వామి పాల్గొన్నారు

కొల్లాపూర్ : ఏప్రిల్ 29న హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు కై చలో హైదరాబాదును జయప్రదం చేయండి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అన్నారు. సోమవారం కొల్లాపూర్ తెలంగాణ ఆల్ హమాలీ కార్మికుల ఫెడరేషన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో ఈనెల 29న లేబర్ కమిషనర్ కార్యాలయ ముట్టడిని చలో హైదరాబాదును జయప్రదం చేయాలంటూ బజారు హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో గోడ పత్రికను కొల్లాపూర్ రాజా బంగ్లా ముందు విడుదల చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం హమాలీ కార్మికుల యూనియన్ నాయకులు సత్తిరెడ్డి, రామకృష్ణ, బాలకృష్ణ, శ్రీనివాసులు, వెంకటస్వామి, బాలయ్య, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించాలి

వంగూరు : ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి ఆధ్వర్యంలో వంగూరు మండల కేంద్రంతో పాటు సర్వారెడ్డిపల్లి గ్రామ ఉపాధి పనులు చేస్తున్న సందర్శించి వారితో మాట్లాడారు. గత సంవత్సరం చేసిన పనులకు నీతికి కూడా బిల్లు రావడం లేదని, రోజువారీగా చేస్తున్న పనికి 200 రూపాయలు మాత్రమే పడుతున్నాయన్నారు. ఎర్రటి ఎండలో పనులు చేస్తున్న మంచినీటి సౌకర్యం టెంట్లు మందుల కిట్టు పనిముట్లు సప్లై చేయకుండా అధికారులు మాతో పనులు చేస్తున్నారని వారు తెలిపారు. మూడు నాలుగు కిలోమీటర్ల దూరం రోజు నడిచి వెళ్లాలంటే ఇబ్బంది అవుతుందని అన్నారు. అధికారులు ఉపాధి కూలీలపై చవితి తల్లి ప్రేమను చూపిస్తున్నట్లు తెలుస్తోంది. నిత్యవసర సరుకుల ధరలు పెరగటం మేము చేస్తున్న శ్రమకు ధర మాత్రం పెరగటం లేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రోజు ప్రారంభం కూలి పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాద వశాత్తు వడదెబ్బ పని ప్రదేశంలో మరణించిన బీమా సౌకర్యం 10 లక్షలు కుటుంబానికి వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ శాంతమ్మ లక్ష్మమ్మ కృష్ణమ్మ పద్మ పార్వతమ్మ అలివేల బక్కమ్మ వెంకటమ్మ రమేష భీమయ్య గంగయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదల ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు

నవ తెలంగాణ- అచ్చంపేట



వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదల ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసయ్య యాదవ్ అన్నారు. సోమవారం ఆయన నవతెలంగాణ తో మాట్లాడారు .నీళ్లు, నిధులు నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రజా సమస్యలను వదిలేసిందని ,నోటిఫికేషన్ల పేరుతో నిరుద్యోగులను జీవితాలతో చెలగాట మాడిం దన్నారు. నిరుద్యోగ భృతి ప్రకటించి అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. టీఎస్పీ ఎస్ ఉద్యోగాన్ని యామకాల్లో అవకతవకలు, అవినీతి, అక్రమాలు పేపర్లు కేజీల వల్ల అర్హత గల అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించిందని గుర్తు చేశారు. ఉపాది హమీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసి కూలీలకు రైతులకు లబ్ది చేకూరే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేయడం జరుగు తుందని గుర్తు చేశారు. వంటగ్యాస్ సిలిండర్ ధరలు విపరీతంగా పెరిగి పేదలు ప్రతినెల అవస్థలు పడుతున్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతు పెట్టుబడి సాయం ఎకరాకు పదిహేను వేల రూపాయలు, ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు.

స్వేరో ఫెలోషిప్‌కు గిద్ద మహేశ్వరి ఎంపిక

నవతెలంగాణ - తిమ్మాజీపేట



స్వేరో ఫెలోషిప్ ను డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా అందుకున్న గిద్దమహేశ్వరి స్వేరో అందుకున్నారు. స్వేరోస్ ఇంటర్నేషనల్ నెట్వర్క్ భీమ్ దీక్ష ముగింపు సభ పటాన్ చెర్ లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో నెట్వర్క్ ఫౌండర్ ముఖ్యఅతిథిగా హజరైయ్యారు. . ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు ఉన్నత శిఖరాలు చేరుకొని స్వేరు అంటేనే ఒక ప్రత్యేకం కమిట్మెంట్ ఆధారం జ్ఞానం సమాజాన్ని మార్చేది నిబద్ధత భవిష్యత్ తరాలకు భరోసా అందించారు. స్వేరో ఫెలోషిప్ కు ఎంపిక అయిన గిద్ద మహేశ్వరి విజయ్ కుమార్ స్వేరోలకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జోనల్ అధ్యక్షులు గిద్ద విజయ్ కుమార్ స్వేరో స్వేరో నెట్వర్క్ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

'ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగంగానే డార్విన్ సిద్ధాంతం తొలగింపు '

నవ తెలంగాణ- కొల్లాపూర్

ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగంగానే డార్విన్ సిద్ధాంతం తొలగింపు చేశారని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ అశోక్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిబిఎస్ఈ పదవ తరగతి పాఠ్య అంశాల నుంచి డార్విన్ సిద్ధాంతం తొలగించడం అంటే శాస్త్ర సాంకేతిక రంగాల నుంచి విద్యార్థులను దూరం చేసి మూఢ విశ్వాసాలు పెంచేందుకు ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగంగా డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాల నుంచి తొలగించటాన్ని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ తప్పు పట్టారు. ఆర్ఎస్ఎస్ కనుసనల్లో బిజెపి ప్రభుత్వం శాస్త్రీయ విద్యపై దాడి చేస్తుందని దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జాతీయ ఉద్యమంలో హిందూ ముస్లిం ఐక్యతను, గాంధీ హత్య సంబంధించిన పాటలను తొలగించి, దేశంలో విద్యను మూఢత్వాలకు నెట్టి విద్యా కాసాయికరణ చేసే ప్రయత్నంలో భాగంగానే చరిత్రను వక్రీకరించి, రద్దు చేస్తుందని ఆయన తెలిపారు. డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాలు ఉంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

'వీవోఏలపై ప్రభుత్వానికి చిన్నచూపు తగదు'



పెంట్లవెల్లి : మండల కేంద్రంలో ఐకేపీ వివోఏ లు చేస్తున్న సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్ మాట్లాడుతూ ఐకెపి వివో ఏల తో వెట్టి చాకిరి చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం వీరి గోడురాష్ట్ర ప్రభుత్వాన్ని పట్టదా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. కనీస వేతనాల చట్టం ప్రకారం 8 గంటల పని చేస్తే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని చట్టంలో ఉన్న పాలకవర్గాలు ఎందుకు అమలు చేయడం లేదని ఆయన అన్నారు. ఐకేపీ వివో ఏలు చేస్తున్నటువంటి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అనేక దఫాలుగా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడంతో నిరవధిక సమ్మె చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో ఐకేపీ వివో ఎలా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, లక్ష్మీ, ఈశ్వర్, నరసింహ, బాలకృష్ణ"వివో ఎ" ల సంఘం నాయకులు మురళి, బాలకృష్ణ, వసంత, మధుకర్ పాల్గొన్నారు.

వంగూరు : గత వారం రోజుల నుండి వివో ల సమస్యలపై పరిష్కరించాలంటూ సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఆంతర్యం ఏంటి అని మండల అధ్యక్షులు మీసాల జంగయ్య ప్రశ్నించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం వివో లు అందరు కలిసి వంటి కాలుపై నిలబడుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో రామస్వామి,లక్ష్మమ్మ, రవిచంద్ర, బాలస్వామి, భాస్కర్ ,సైదులు,చిన్నమ్మ,రాధ,విజయ, పాల్గొన్నారు.

తెలకపల్లి : వివోఎల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి కనీస వేతనం నెలకు26వేలరూపాయలు చెల్లించాలని బీఎస్పీ మండల అధ్యక్షులు ఆర్ శివశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో కొనసాగుతున్న సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, రెడ్డపాకుల శివశంకర్, బాల నాగయ్య, బాలరాజు, నాగరాజు, వెంకటేష్ ,కిరణ్ ,వివోఎ ల మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కోశాధికారి మల్లేష్, ఖాజాజి, నీలమ్మ, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ పాల్గొన్నారు.

తిమ్మాజీపేట : వీవో ఏ లను సెర్పు ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఐకెపి వివో ఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో వివో ఏలు పాల్గొన్నారు.

బిజినేపలి : ఇందిర క్రాంతి పథకం వీఏవోలు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ పరిష్కరించాలని ఒంటికాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సోమవారం 8వ రోజు వీఏవోలు నిరవధిక సమ్మెలో భాగంగా వినూత్నంగా ఒంటికాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోసీఐటీయూ జిల్లా నాయకుడు, వీఏవోల మండల గౌరవ అధ్యక్షుడు బోనాసి శుభాకర్ ,ఎంఎంఎస్ ప మండల కార్యదర్శి వెంకటమ్మ, వీఏవో అనిత, మహ్మదాబేగం, రాధ, ఆంజనేయులు, రవి, సునిత, శశిరేఖ, రామకృష్ణ, రాంచందర్, ఎల్లస్వామి, రాజు, మునిస్వామి, రాజేశ్వరి, రాజు, చంద్రకళ, అన్నారం తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ లో ఐకెపి వివోఏ లకు మద్దతు తెలిపిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు బిఎస్.పి స్టేట్ చీఫ్ డాక్టర్ ఆరెస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు కొల్లాపూర్ నియోజక వర్గ కేంద్రంల పోతుగంటి. బాలకృష్ణుడు అధ్యక్షతన తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఐకెపి వివో ఏలుగత ఎనిమిది రోజులుగా చేస్తున్న సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ మద్దతు తెలిపింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కారంగి బ్రహ్మయ్య,బిఎస్పీ జిల్లాఅధ్యక్షులుకారంగి బ్రహ్మయ్య స్వేరో, జిల్లా మహిళా కన్వీనర్ విద్యారాణి నాయుడు, ఇన్చార్జ్ నల్లబోతుల వెంకటేష్ నాయుడు అసెంబ్లీ అధ్యక్షులు కదిరె పాడు కృష్ణయ్య, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పరమాల ప్రకాష్, మండల నాయకులు కాటంవిష్ణు తేజ,దాస్‌పాల్గొన్నారు.

కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పిఓఏలు చేపట్టిన సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుకున్న సందర్భంగా ప్రభుత్వ యొక్క నిర్లక్ష్యాలను ఒంటికాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సుమతి , కృష్ణవేణి, జ్యోతి నందిని, సుగుణ, మణెమ్మ, అఖిల అంజనమ్మ, రుకుంటి అశోక్ రెడ్డి, మల్లేష్, ధర్మయ్య, సునీత, రాము, రఘు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి పేదలకు వరం

తిమ్మాజీపేట : పేదలకు సీఎం సహాయనిది పేదలకు వరంగా మారిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న పార్టీ కార్యాలయంలో తిమ్మాజిపేట కు చెందిన లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ 42 వేల రూపాయల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇబ్రహీం, బిఆర్ఎస్ నాయకుడు దానం జగన్ రాజ్ ఉన్నారు.

చిన్నారులకు పుస్తకాలందజేత



కోడేరు : మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు క్లాస్మేట్ క్లబ్ కోశాధికారి శ్రీలత చిన్నారులకు మేధావుల జీవిత సంఘటన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు గొప్ప గొప్ప మేధావుల జీవిత చరిత్రలను తెలుసుకోవాలని అందుకొరకే క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో మేధావుల పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు చదువుకోవడానికి ఈ పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయని ఆమె అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేసి వేసవి సెలవులను ప్రకటించారు. చిన్నారులు వేసవి సెలవుల్లో జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు స్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డిగ్రీ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా మల్లికార్జున్, మధుసూదన్‌శర్మ ఎన్నిక

కందనూలు : నాగర్‌కర్నూల్ పట్టణములోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్లకు సంబంధించిన తెలంగాణ గవర్నమెంట్ కాలేజీ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ కు జిల్లా బాడీ ఎన్నికలు సోమవారం నిర్వహించారు.ఈ ఎన్నికలకు అధికారిగా వచ్చిన డాక్టర్ తిరుపతయ్య పర్యవేక్షణలో కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలలో అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల యూనిట్ బాడీ సభ్యులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ- బిజినేపల్లి

ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలెం మరియు ప్రాథమికోన్నత పాఠశాల గుడ్లనర్వ గ్రామాలలో క్రాంతి ఫౌండేషన్ వారి సౌజన్యంతో దేశ నాయకుల పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ,క్లాస్మేట్ క్లబ్ డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి ,కోశాధికారి ఎండి ఖాజా ఉపాధ్యాయులు, ఎండి జహంగీర్ సుదర్శన్, రాధా పూర్ణ, చంద్రకళ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో అన్నదానం

నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 12వ ఆరాధన దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నాగర్ కర్నూలు సత్యసాయి మందిరంలో పంచామృత అభిషేకాలను సత్య సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ సాయి భక్తులచే శాస్త్రోక్తంగా సామూహికంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్లో సత్యసాయి సేవా సమితి వారిచే ఏర్పాటుచేసిన సత్యసాయి అన్నదాన పంపిణీ కార్యక్రమాన్ని నాగర్ కర్నూలు మున్సిపాలిటీ నగర పంచాయతీ చైర్మన్ ఎస్. కల్పనా భాస్కర్ గౌడ్ ప్రారంభించారు. జిల్లా ఆస్పత్రిలో రోగి సహాయకులకు శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు హకీమ్ మురళి అన్న ప్రసాద పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో సాయి ప్రశాంతి చారిటబుల్ సేవ ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఏలిమే ఈశ్వరయ్య , సత్యసాయి యువత, మహిళ, సేవాదళ్, భజన మండలి, బాలవికాస్, ఆధ్యాత్మిక విభాగం, కన్వీనర్లు, సభ్యులు భక్తులు, మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని సేవలు చేశారు.

జాతీయ సేవా సమితి ప్రారంభోత్సవం

నవ తెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని వసంతాపుర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం , వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేయబడిన జాతీయ సేవా సమితి శిభిరం యొక్క ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డిఎస్ఏ డా. జెల్లా సత్యనారాయణ, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఏ.డి డా.నరేంద్ర రెడ్డి, దక్షిణ తెలంగాణా ఏడిఆర్ డా.మల్ల రెడ్డి , వ్యవసాయ కళాశాల పాలెం ఏ.డి డా. పుష్పవల్లి, కే.వీ కే కోఆర్డినేటర్ డా. ప్రభాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బుచ్చన్న పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగణ- పెంట్ల వెళ్లి



మండల పరిధిలోని జటప్రోల్, గోపాలపూర్ గ్రామాల్లో మహిళా సమాఖ్య ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పం చులు ఎస్.కె ఖాజ,శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం గౌసుద్దీన్ తో కలిసి ప్రారం భించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలనే అమ్ముకోవాలని మధ్య దళారులను ఆశ్రయించి మోస పోవద్దని వారి సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర వరి మొదటి రకం 2060, రెండవ రకం 2040, చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు వారి తెలిపారు. కార్యక్రమంలో మహిళల సంఘాల సీసీ శోభారాణి, టీఆర్ఎస్ నాయ కులు నూర్ భాషా, పుల్లన్న, గ్రామ మహిళా సంఘాల నాయకురాలు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలి

కందనూలు

పెండింగ్ స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని - బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి నూతనంగా బీసీ సంక్షేమ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారినిగా బాధ్యతలు చేపట్టిన రాజేశ్వరినీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో. బొకేలతో ఘనంగా సన్మానించారు.

నేటి బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

నర్వ : మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి కోరారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో జెండా విష్కరణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి, ర్యాలీగా మక్తల్ నియోజకర్గ కేంద్రంలోని ద్వారక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే నియోజకర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి నర్వ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయాగ్రామాల ప్రజా ప్రతినిదులు, సర్పంచులు,ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అబిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్



ధరూర్ : ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు , తాహసీల్దారులను ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలులో ఏర్పాటు చేసిన ప్రజా వాణిలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 146 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ఆసరా పెన్షన్ కు సంబంధించి 8 , భూ సమస్యలపై 85 , రెండు పడకల గదులకు సంబంధించి 15 దరఖాస్తులు , ఇతర సమస్యల పై 38 వచ్చాయని తెలిపారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికా రులకు అందజేసి సమస్యలను పరిశీలించి పరిష్కారించాలని ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మీ సేవలో సక్సేషన్ కింద దరఖాస్తు చేసుకోవాలని దరకస్తుదారుడికి వివరి ం చారు. పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించి ఆయా మండలాల తాహసీల్దార్‌లతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ,ఏఓ యాదగిరి , సూపరి ంటెండెంట్ రాజు ,మదన్‌మోహన్ , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు అంకితభావంతో పనిచేయాలి

- నారాయణపేట ఎస్పీ ఎన్. వెంకటేశ్వరరావు



నారాయణపేట టౌన్ : పోలీసులు అంకితభావంతో పనిచేయాలని నారాయణపేట ఎస్పీ ఎన్. వెంకటేశ్వరరావు సూచించారు. సోమవారం మార్చి నెలలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు నారాయణపేట ఎస్పీ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో 14 మందికి కేపీఐ రివార్డ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. జిల్లా పరిధిలో ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు సిబ్బందిని అభినందించారు. ప్రతిఒక్కరూ ప్రజల రక్షణ కోసం సేవలు అందించడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఫంక్షనల్ వర్టికల్ వారీగా పోటీపడి విధులు నిర్వహించి రివార్డులు, అవార్డులు పొందాలని సూచించారు. అంకితభావంతో విధులు నిర్వహించే పోలీసులకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఏ అధికారి రికమండేషన్ లేకుండా ఆన్లైన్ డాటా నమోదు పరిచిన విధంగా సీసీటీఎన్ఎస్, టీఎస్ కాప్ ఆధారంగా , పని తనాన్ని బట్టి పూర్తి పారదర్శకంగా అవార్డ్స్ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటేశ్వరరావు, కే. సత్యనారాయణ, సీఐ రవిబాబు, దామరగిద్ద ఎస్సై శ్రీనివాసరావు, జిల్లా వర్టికల్స్ లో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరికల్‌లో రైతు వేదిక ప్రారంభం



మరికల్ : మండల కేంద్రంలో కన్మనూరు గ్రామంలో సోమవాంం మన ఊరు మనబడి, రైతు వేదికను ముక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే 18 కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల ప్రాథమిక పాఠశాల మన ఊరు మనబడి ఉండే ఎన్నికైన పనులు పూర్తయిన సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తమ లక్ష్యం అన్నారు. అభివృద్ధి కి తనవంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శరత్ రెడ్డి , కో ఆర్డినేట్ ప్రతాపరెడ్డి, జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు సంపత్ కుమార్, మండల రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు , ఆర్ఐ సుధాకర్ రెడ్డి, మన్యం మురళీధర్‌గౌడ్, వార్డ్ మెంబర్ చిట్యాల మల్లేష్ , నర్సిములు ,కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

- బీఎస్పీ మండల అధ్యక్షుడు వాసు



గట్టు : ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు వాసు కోరారు. ఐకేపీ వీవోఏలు స్థానిక మండల సమైక్య భవనం వద్ద నిర్వహిస్తున్న సమ్మె సోమవారం నాటికి 8వ రోజుకు చేరింది. సమ్మెకు మద్దతుగా బీఎస్పీ మండల అధ్యక్షుడు వాసు వారికి మద్దతు తెలిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వారి న్యాయమైన డిమాండ్స్‌ను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. గత 20ఏళ్లుగా నిత్యం మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నారన్నారు. ఉద్యోగ భద్రత , కనీస వేతనం ,గుర్తింపు ,ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వీఓ ఏలను వెంటనే చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బహుజన సమాజ్ పార్టీ వీవోఏ ల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయడానికి సిద్ధమని పేర్కొన్నారు.

సమయం వృథా చేసుకోవద్దు

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హరిజన్వెరి వద్ద 5వ తరగతి ముగిసిన విద్యార్థులకు డీఎస్ఆర్ సేవ దళం సభ్యుడు రవి అధ్వర్యంలో పెన్నులు, నోట్ పుస్తకాలను సర్పంచ్ పద్మమ్మ,హెచ్ఎం రేవతి చేతులమీదుగా పంపిణీ చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఇంటి దగ్గర ఉండి ముందు తరగతులకు సంబంధించిన పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఆర్ సేవ దళం సభ్యుడు ధరూర్ రవి,సర్పంచ్ పద్మమ్మ హెచ్ఎం రేవతి, ఉపాధ్యాయ బృందం కిషోర్ చంద్ర, నీలవతి, డేవిడ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రులే కీలకం

జోగులంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండలంలోని దేవలపల్లి గ్రామంలో జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల ప్రగతిలో విద్యా హక్కు చట్టం అమలు, కోవిడ్ అనంతర పరిణామాలు, విపరీత సెల్ ఫోన్ వినియోగం తల్లిదండ్రుల బాధ్యతను మరింతగా పెంచాయని, పాఠశాల కార్యక్రమాలలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అన్నది విద్యార్థుల ప్రగతికి కీలకపాత్ర పోషిస్తుందని ప్రధానోపాధ్యాయులు నరేష్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేవులపల్లి నందు ఎస్ఎంసీ చైర్మన్ రమేష్ అధ్యక్షతన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 6 నుంచి 9 తరగతుల వార్షిక ఫలితాలను ప్రకటించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు చేశారు. పాఠశాలలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలు భూమిక, రూమ్ 2 రీడ్ కార్యక్రమము, బాలల సభ, నో బ్యాగ్ డే కార్యక్రమాలు ,ప్రతినెలా నిర్వహించిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంపై వివరించారు. 25 గురు విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్సీ కుల, ఆదాయ ధ్రువపత్రాలను అందజేశారు. ప్రతి తరగతిలో మొదటి,రెండు స్థానాలలో నిలిచిన విద్యార్థులను సన్మానించారు.కార్యక్రమంలో తల్లిదండ్రులు 98 గురు, ఉపాధ్యాయులు విష్ణు, తిమ్మారెడ్డి, మల్లప్ప, అరవింద్, రజనీకాంత్, గజేంద్ర ,సుజాత ,పద్మ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి : ఎస్పీ

నారాయణపేట టౌన్ : నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణ గ్రేవ్, నాన్గ్రేవ్ కేసులు, పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను తగ్గించేందుకు అధికారులు సమర్థవంతంగా కోర్టు డ్యూటీ అధికారులు డాక్టర్లతో కలిసి సమన్వయంతో పనిచేయాలన్నారు. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి చార్జ్ సీటు దాఖలు చేయాలని అన్నారు. నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సీసీటీవీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో సీసీ కెమెరాలు ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన సత్వర సేవలు అందించాలని, సర్కిల్ ఆఫీస్ పరిధిలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. షీ టీం కళాబృందం, లోకల్ పోలీసులు ప్రజలకు సైబర్ నేరాల పట్ల, సీఈ ఐ ఆర్ నూతన అప్లికేషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో రాజీలేకుండా పనిచేయాలని కేసుల దర్యాప్తులో అలసత్వం వహించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవా లన్నారు. పెండింగ్లో ఉంటే ఎందువలన పెండి ంగ్లో ఉన్న సమాచారాన్ని ఫిర్యాదుదారులకు తెలియ పరచాలని సూచించారు. నీతి నిజాయితీగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. నకిలీ విత్తనాలపై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించ డానికి సంబంధిత అధికారులతో సమన్వయం కలిగి ఉండి రోడ్డు ప్రమాదం నివారించడానికి కృషి చేయాలన్నారు. జిల్లా పోలీసు అధికారులకు సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించాలని అడిషనల్ ఎస్పీకి ,ఆర్ఐ లకు సూచించారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీ లు కే. సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సీఐ లు రవిబాబు, శ్రీకాంత్ రెడ్డి, సీతయ్య, ఆర్ ఐ కృష్ణయ్య, శ్రీనివాసులు, సునీత, డీపీఓ సూపరింటెండెంట్ శంకర్ లాల్, ఐటీ కోర్, ఎస్బీ, డీపీఓ, డీసీఆర్బీ, క్లూస్ టీం స్టాప్ పాల్గొన్నారు.



వెయిటింగ్ హాల్ ప్రారంభం

నారాయణపేట టౌన్ : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం వసతి సౌకర్యాలు సమకూరుస్తుందని జెడ్పీ చైర్పర్సన్ కలాల్ వనజ ఆంజనేయులుగౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి జెడ్పీ చైర్పర్సన్ రోగుల బంధువులకు వెయిటింగ్ హాలు, ఆర్తో థియేటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. విశ్రాంతి హాల్ కోసం రూ.10 లక్షలతో షెడ్ నిర్మాణం చేయడం జరిగిందని, రూ.30 లక్షల నిధులతో ఆర్థోపెడిక్ థియేటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ఉచితంగా పొందాలని జిల్లా ప్రజలకు సూచించారు. వివిధ విభాగాలలో 14 మంది వైద్యులను నియమించినట్లు పేర్కొన్నారు. వైద్యుల కోసం గదులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రామ్ మనోహర్ రావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రంజిత్ కుమార్, డాక్టర్లు పావని, మల్లికార్జున్, చక్రధర్, రంజిత్ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పేదలకు డబుల్ బెడ్రూం ఇవ్వాలి

- సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా

నారాయణపేట టౌన్ : సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని, స్థలం ఉన్నవారికి రూ. పది లక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాలని సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సెంటర్ చౌక్ నుంచి పాత బస్టాండ్ మీదుగా సత్యనారాయణ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ప్రజాపంథా పార్టీ డివిజన్ కార్యదర్శి కే. కాశీనాథ్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ జిల్లా కార్యదర్శి బీ. రాము హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదిన్నర సంవత్సరాలు గడుస్తున్న జిల్లాలో 13 మండలాల్లో ఇదివరకు ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్రూం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కరికి కూడా ఇంటి స్థలం పంపిణీ చేయలేదని వాపోయారు. ఇందుకు నిరసనగా సోమవారం సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో ర్యాలీ, ధర్నా నిర్వహించినట్లు పేర్కొన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఇదివరకు నిర్మించిన డబుల్ బెడ్రూమ్స్ ఇళ్లను లబ్ధిదారులకు నిష్పక్షిపాతంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని అన్నారు. లేనియెడల రాబోవు రోజులలో ప్రజలు ఈ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న ఉట్కూరు మండలం వల్లంపల్లి గ్రామ శివారులో పేదల కోసం నిర్మించిన మైనార్టీ కాలనీ సర్వేనెంబర్ 67 , చిట్టెం నర్సిరెడ్డి కాలనీ సర్వేనెంబర్ 48 లో లబ్ధిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను కోరుతున్నట్లు తెలిపారు. అనంతరం వివిధ డిమాండ్లతో ధర్నా స్థలానికి ఇన్చార్జిగా వచ్చిన పేట కలెక్టరేట్ కార్యాలయ తాహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా పార్టీ జిల్లా నాయకులు సలీం, కాలేశ్వర్, యాదగిరి, విజయలక్ష్మి ప్రజాపంథా పార్టీ డివిజన్ నాయకులు బీ. నరసింహ, మండల కార్యదర్శి ప్రశాంత్, కొండ నరసింహులు, చెన్నారెడ్డి ,నారాయణ, ఎదిరింటి నరసింహులు, సౌజన్య, హాజీ, అరుణోదయ కృష్ణ, బాలకృష్ణ, చిన్నప్ప, ఎంపీటీసీ కే. సునీత పాల్గొన్నారు.





విద్యార్థుల ప్రగతి పత్రాలు అందజేత

ఊట్కూర్ : మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థుల ప్రగతి పత్రాలు అందజేసి ప్ర గతి వివరాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ, ఉపసర్పంచ్ అంజమ్మ, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గోపాల్ ఉపాధ్యాయురాలుశ్వేత, చైర్మన్‌చిన్న నర్సిములు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేసవి సెలవులను వృథా చేయొద్దు

ఊట్కూర్ : వేసవి సెలవులను విద్యార్థులు వృథా చేయవద్దని నిడుగుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నిడుగుర్తి ఎంపీయూపీఎస్ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్-టీచర్స్ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సర్పంచ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసీ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో మన ఊరు - మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఉత్తీర్ణత పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, సర్పంచ్ యశోదమ్మ పాఠశాల చైర్మన్లు నర్సింహులు మక్బూల్ ఖాన్ ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు , విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నర్వ : 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు నిర్వహించిన వార్షిక పరీక్షలకు సంబంధించి ప్రగతి పత్రాలను ప్రధానోపాధ్యాయులు మల్లేష్‌తో పాటు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు హన్మంతు రెడ్డి, సత్యంల ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా నర్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న మనఊరు - మనబడి కార్యక్రమం ద్వారా మౌలిక వసతుల కల్పన, ఫర్నిచర్ సౌకర్యం, మరుగుదొడ్లు నిర్మాణం, ప్రహరీ నిర్మాణం,తాగునీరు తదితర అభివృద్ధి కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించారు. వేసవి సెలవుల్లో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు పై చదువులపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ అయ్యన్న, వైస్ చైర్మన్ రాధా, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోండి : ఎంపీటీసీ

మరికల్ : 'కంటి వెలుగు'ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ సీమ గోపాల్ సూచించారు. మరికల్ మండలంలోని ఇబ్రహీం పట్నంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి పరీక్షలు, కంటి అద్దాలు అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, వయోవృద్ధులు, మహిళలు కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సర్పంచ్ సుజాత రవికుమార్ , ఉప సర్పంచ్ పాపిరెడ్డి , వెంకటేష్, వార్డు మెంబర్ , వెంకటస్వామి, జ్ఞానారెడ్డి, జనార్దన్, సత్యనారాయణ ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఊట్కూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ అశోక్ గౌడ్, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ కంటి పరీక్షలు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వాతిగోవింద్ గౌడ్, వైద్యాధికారి డాక్టర్ భవానీ, ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్, పర్యవేక్షకులు మణిమాల , ఆరోగ్య కార్యకర్తలు మహేశ్వరి , కవిత , వైద్య సిబ్బంది జనార్దన్ , కిరణ్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలించిన ఎంపీడీవో



ఊట్కూర్ : మండల కేంద్రమైన ఉట్కూర్‌లో జరుగుతున్న ఫారంపౌండ్ పనులను, రెవెన్యూ ప్లాంటేషన్లను సోమవారం ఎంపీడీవో కాళప్ప పరిశీలించారు ఈ సందర్భంగా కూలీలతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేయాలని కూలీలకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులున్న మొక్కలను పరిశీలించి ఇప్పటికప్పుడు మొక్కలకు నీరు పోయాలని అన్నారు. మొక్కలు ఎదిగే వరకు తమ బాధ్యతగా భావించా ల న్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సుమారెడ్డితో పాటు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రాయితీపై బస్‌పాస్



మల్దకల్ : మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో దివ్యాంగులకు రాయితీ పై ఆర్టీసీ బస్సులలో ప్రయా ణించడానికి దివ్యాంగులకు 50 శాతం రాయితీపై బస్ పాసులు ఇవ్వనున్నట్లు గద్వాల ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ జిరాక్స్, పాస్పోర్ట్ ఫోటో తీసుకుని ఈ నెల మంగళ, శనివారాలలో మల్దకల్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆర్టీసీ ప్రతినిధులకు సంప్రదించాలని కోరారు. ఒక సంవత్సరం పాటు 50శాతం రాయితీపై బస్‌పాస్ అందించ నున్నట్లు మేనేజర్ తెలిపారు.

వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ రాఘువేందర్ రెడ్డి

మరికల్ : వేసవిలో వడ దెబ్బ తగలకుండా తగు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎక్కువ సమయం ఎండలో గడపరాదని సూచించారు. వ్యవసాయదారులు, కూలీలు ఎండలో పనిచేసే ఉదయం 10 లోపు సాయంత్రం నాలుగు తర్వాత పనులు చేసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ద్రవణం, నిమ్మకాయ రసంచ, కొబ్బరి నీళ్లుచ, మజ్జిగ తదితర పానీయాలు తరచుగా తాగాలని వివరించారు. వడ దెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి గాలి వెలుతురు బాగా తగిలేటట్టు చూడాలన్నారు. గ్రామంలో ఆశా కార్యకర్తలు. అంగనవాడీ టీచర్లు, వైద్య సిబ్బంది గ్రామాల్లో జరిగే మహిళా సంఘాల సమావేశాలకు హాజరై వడ దెబ్బ వల్ల కలిగే పరిణామాలపై తెలియజేయడం అలాగే అవసరమైన వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్ అందజేయడం అందరికీ అందుబాటులో ఉంచడం జరుగుతుందని డాక్టర్ తెలిపారు.

పోస్ట్‌కార్డు ఉద్యమం

ఊట్కూర్ : పంచాయత్ కార్యద ర్శులను రెగ్యులర్ చేయా లని కోరుతూ మండల ంలోని పంచా యతీ కార్యదర్శులు సోమవారం పోస్ట్ కార్డులో రాసి సీఎం చంద్రశేఖర్‌రా వుకు పంపిం చినట్లు మం డల పంచాయతీ కార్యద ర్శులు తెలిపారు. రెగ్యులర్ చేస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పటివరకు రెగ్యులర్ కాకపో వటం తో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టినట్లు పేర్కొన్నారు. పంచాయతీ కార్యద ర్శులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ నెల 28వరకు సమ్మెకు వెళ్తున్నామని పోలీసులు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్థానిక పో లీస్ స్టేషన్‌లో ఇన్చార్జి ఎస్ఐకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

రూ. 10 వేల ఆర్థికసాయం

ధరూర్ : జోగులంబ జిల్లా కేంద్రం చెందిన వ్యక్తి దహన సంస్కారాలకు లేని ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకునేదెవరు అన్న వార్తకు మానవతాహృదయులు ప్రముఖ నాయకుడు బండ్ల రాజశేఖర రెడ్డి స్పందించారు. అంజనేయులు దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ. 10 వేల ఆర్థిక సహాయం ఆయన కుమారునికి అందజేశారు. కటిక పేదరికంలో జీవిస్తున్న నిరుపేదలకు తాము అండగా ఉంటామని తెలిపారు. ఆంజనేయులు కుటుంబ సభ్యులు భార్య సుజాత, కూమారుడు సురేష్ కష్ట సమయంలో ఆదుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

పార్థవ దేహానికి నివాళులు



గట్టు : మండలంలోని ముచోన్పల్లి గ్రామ సర్పంచ్ చిన్న గోవిందు తల్లి సంకటి మల్లమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న గట్టు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాసు హనుమంతు నాయుడు వారి స్వగృహానికి చేరుకొని పార్థవ దేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.